


# కరపత్రం

SINCE 2014

గురువారం మార్చి 06 2025 సంపుటి :0 సంచిక : 143 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4



## కొనసాగుతోన్న రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు.. ఆధిక్యంలో భాజపా అభ్యర్థి

2లో

కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

# సీఎంను కలిసిన సీపీఐ బృందం

సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు



## అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా..?

కాంగ్రెస్ పార్టీపై సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు



2లో

# నైపుణ్యాభివృద్ధితోనే ఉద్యోగ కల్పన సాధ్యం..

## వెబినార్‌లో ప్రధాని మోదీ

- ప్రజల్లో నైపుణ్యాలను పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
- 2014 నుంచి 3 కోట్ల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చి, 1000 ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు ఐదు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
- దేశం ప్రస్తుతం 3.8 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉండగా, త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యాన్ని చేరుకోనుందని మోదీ తెలిపారు.



మిగతా 2లో

# ఏఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు

## సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం

- ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు.
- మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.
- కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు.



కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు



- కాళేశ్వరం తెలంగాణ వరప్రదాయిని అని.. కాళేశ్వరం కుంగింది అన్నవారికి, ఈ నీళ్లు ఎక్కడ నుంచి వచ్చాయి? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు.
- ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు తెరవండి.. లేదంటే చరిత్ర మిమ్ములను క్షమించదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.
- సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును హరీష్ రావు సందర్శించారు.

ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ.. రంగనాయక సాగర్‌లోకి కాలేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. పంట చేతికొచ్చే సమయానికి నీళ్లు లేకపోతే రైతులు ఇబ్బంది పడతారని విజ్ఞప్తి చేయగా, అనంతసాగర్ నుండి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు పంపినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు. నా కోరిక మేరకు ఒక్క టిఎంసి నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారని హరీశ్‌రావు తెలిపారు.

మిగతా 2లో

## రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి పునాది వేసింది నేనే.. తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు



మిగతా 2లో

# భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి రేవంత్ సర్కారుది : కేటీఆర్

- సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రభుత్వాన్ని భూములు అమ్మాల్సిన స్థితికి తెచ్చారని కేటీఆర్ విమర్శించారు. రూ.30 వేల కోట్ల నిధుల కోసం విలువైన భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.
- తమ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్య & విద్యా పథకాలు అమలుచేశామని కేటీఆర్ వెల్లడించారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో లక్ష 65 వేల కోట్ల అప్పు చేసి, తెలంగాణ ప్రగతిని తిరోగమన బాట పట్టించిందని కేటీఆర్ మండిపడ్డారు.



మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం: విజయ్



2లో

## కేంద్రంపై కమల్ హాసన్ విమర్శలు



భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై మక్కల్ నీది మయ్యం చీఫ్ కమల్ హాసన్ తీవ్ర విమర్శలు చేశారు.

2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 06 2025

# సంపాదకీయ

## సైద్ధాంతిక స్పష్టతే బీజేపీ బలం

'ఏమండీ, మనం కూడా కుంభమేళాకు ఎందుకు పోకూడదు...' అని ఇటీవల ఒక ప్రముఖ ప్రగతిశీలవాదిగా గుర్తింపు పొందిన ప్రొఫెసర్‌ను ఉదయాన్నే డైనింగ్ టేబుల్ వద్ద ఆయన సతీమణి అడిగారట. 'ఏముంది అక్కడ, మురికి నీళ్లు, జనం చచ్చిపోతున్నారు..' అని ఆయన జవాబిచ్చారు. 'మీకేం తెలుసండీ.. అన్ని కోట్ల మంది ప్రజలు అక్కడకు వెళుతున్నారంటే వారు పిచ్చివాళ్లనా మీ అభిప్రాయం? దేశ సంప్రదాయాలను వ్యతిరేకించే వారి దుష్ప్రచారానికి మీరు లోనవుతున్నారు..' అని భార్య విసురుగా వంటింట్లోకి వెళ్లిపోయిందట. ఈ విషయం ఆయనే చెప్పారు. 'మా ఇంట్లో కూడా హిందూత్వవాదులు ప్రవేశించారు. నేనేమి చేయను?' అని ఆ ఆచార్యులవారు వాపోయారు. కుంభమేళాకు వచ్చిన అనేకమంది ప్రముఖులు అక్కడ చేరిన కోట్లాది ప్రజల మధ్య తాము పొందిన అవస్థల గురించి చెప్పారు. ఘాట్ 14 కిమీ దూరంలో ఉన్నప్పటికీ కేంద్ర సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షురాలు దాదాపు 14 గంటలు కారులోనే గడపాల్సి వచ్చిందట. ఆఖరుకు అల్పాహారం చేసేందుకు కూడా గంటసేపు లైనులో నిలుచోవాల్సి వచ్చింది. ఢిల్లీలో తొక్కిసలాట జరిగిన తర్వాత ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్‌ను కొద్ది రోజుల పాటు మూసివేయాల్సి వచ్చింది.భారతదేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ఇది. కుంభమేళాపై వ్యతిరేక వ్యాఖ్యలు చేసినవారు హిందూ మతాన్ని ద్వేషిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా విమర్శించారు. భారతదేశ మత వారసత్వ సంపదను తక్కువ అంచనా వేసేవారు బానిసమనస్తత్వంతో ఉన్నారని ఆయన అన్నారు. ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసిన క్షణాల్లోనే దేశంలో కోట్లాది వాట్సాప్ గ్రూపుల్లో ఆయన వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. కొన్ని లెఫ్టిస్టు గ్రూపులను మినహాయిస్తే ఇవాళ ఏ వాట్సాప్ గ్రూప్ చూసినా సగానికిపైగా భారతదేశంలో హిందూమత గొప్పతనాన్ని వివరించే సందేశాలు కనపడుతున్నాయి. ప్రజల సామూహిక చేతనలో మతం ఇంత గణనీయమైన పాత్ర వహించడం గతంలో ఎప్పుడూ లేదు.ఈ పరిణామాల్ని విస్మరించగలమా? అసలు ఎందుకు విస్మరించాలి? పోనీ ఈ పరిణామాల్ని ఏ రకంగా విశ్లేషించాలి? భారతీయ జనతా పార్టీ రాజకీయంగా విస్తరించే ముందు సామాజికంగా విస్తరిస్తోందన్న విషయంలో సందేహం లేదు. సమాజంలో ఉవ్వెత్తున ఒక ఊపును నిర్మించిన తర్వాత దాన్ని రాజకీయంగా సంఘటితం చేసుకునేందుకు బీజేపీకి అవకాశాలు లభిస్తున్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో విజయం తర్వాత ఇక 'బెంగాల్ కీ బారీ..' అని ఆ పార్టీ నేతలు వెంటనే ప్రకటించారు. మరో ఏడాదిలో ఎన్నికలు జరిగే బిహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, కేరళ, తమిళనాడులలో తమ పార్టీని విస్తరించేందుకు బీజేపీ ఎప్పుడో సన్నాహాలు ప్రారంభించింది. అస్సాంలో బీజేపీకి ఇప్పటికే ప్రభుత్వం ఉన్నది. బెంగాల్‌లో 2021 ఎన్నికల్లో బీజేపీ ప్రధాన ప్రతిపక్షంగా మారింది. బీజేపీకి, తృణమూల్‌కు కేవలం 3 శాతం ఓట్ల తేడా మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఫలితాలు బెంగాల్‌లో పునరావృతం అయినా ఆశ్చర్యం లేదు. బిహార్‌లో ఈ ఏడాది ఆఖరులో తనంతట తాను మెజారిటీ సీట్లు సాధించేందుకు బీజేపీ తప్పనిసరిగా ప్రయత్నిస్తుంది. హరియాణా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో సాధించిన ఫలితాల ఊపు రాబోయే ప్రతి రాష్ట్రంలోనూ బీజేపీ కొనసాగించేందుకు శాయశక్తులా కృషి చేస్తుందనడంలో సందేహం లేదు.రాజకీయంగా బీజేపీని ఎదుర్కోవడమే వివిధ రాజకీయ పక్షాల లక్ష్యం. అందుకు అనేక రాజకీయ వ్యూహాలు పన్నేందుకు అవి సిద్ధంగానే ఉన్నాయి. కాని బీజేపీ, దానికి మద్దతు నిచ్చే వందలాది సంస్థలు సమాజంలో నిర్మిస్తున్న మతపరమైన భావోద్వేగాలను ఎదుర్కోవడం అంత సులభం కాదు. బీజేపీని సకల విపక్షాల నేతలతో పాటు వామపక్ష మేధావులూ రకరకాలుగా విమర్శిస్తూనే ఉన్నారు. కార్పొరేట్ల అనుకూల పార్టీ అని, రాజ్యాంగ సంస్థల్ని ధ్వంసం చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తోందని, నిరుద్యోగాన్ని, పెరుగుతున్న ధరలను అరికట్టలేకపోతోందని ఎన్నో విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాయి. రోజుకు వందలాది సెమినార్లు, సభలు జరుగుతూనే ఉన్నాయి. కాని ఈ సభల్లో పాల్గొనే వారెవరూ విస్తరిస్తోన్న బీజేపీ ప్రభావాన్ని అరికట్టలేకపోతున్నారు. బీజేపీని అత్యధికంగా విమర్శించిన రాష్ట్రాల్లోనే ఆ పార్టీ ఓట్ల శాతాన్ని పెంచుకుంటోంది. అందుకు కారణం బీజేపీ, దాని అనుబంధ సంస్థలు, అభిమాన సంస్థల ప్రచారం ముందు బీజేపీ వ్యతిరేకులు చేస్తున్న ప్రచారం వెలవెలబోవడమే.

సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో ఓడిపోయిన తర్వాత భారతదేశంలో ఆ పార్టీ భవిష్యత్ అగమ్యగోచర పరిస్థితిలో పడిందని అనేకమంది మేధావులు అంచనా వేశారు. ప్రజల నుంచి ఆ పార్టీ దూరమైందని, తన రాజకీయ అజెండాపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆ పార్టీ సానుభూతిపరులైనవారే విశ్లేషించారు. విచిత్రమేమంటే బెంగాల్‌లో గత 14 ఏళ్లలో సీపీఎం తన పునాదిని రోజురోజుకూ కోల్పోవడమే కాక బీజేపీ విస్తరణను అడ్డుకోలేకపోయింది. ఇప్పుడు వచ్చే ఏడాది కేరళ అసెంబ్లీ ఎన్నికలలో మూడోసారి ఆ పార్టీ అధికారంలోకి రాలేకపోతే దేశవ్యాప్తంగా అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. అస్తిత్వ సంక్షోభం అనేది సీపీఎంకే కాదు, రకరకాల రూపాల్లో ఉన్న వామపక్ష శక్తులన్నిటికీ ఇప్పుడు ఏర్పడుతున్న సవాలు. తాము ఎంత ప్రచారం చేసినా, ఎన్ని సభలు నిర్వహించినా, ఎన్ని పుస్తకాలు రాసినా ప్రజలు తమకు అనుకూలంగా ఎందుకు స్పందించడం లేదు అని ఈ శక్తులు ఒక్కసారి స్వేచ్ఛగా చర్చించుకున్నా వారికి జవాబు వచ్చేదేమో. కాని వీరెవరూ తమది తప్పుడు పంథా అని, తాము క్షీణిస్తున్నామని, తమ మూలంగా యువత త్యాగాలు వృధా అవుతున్నాయని ఆత్మవిమర్శ చేసుకునేందుకు బహిరంగంగా సిద్ధం కావడం లేదు. పైగా బీజేపీ, మోదీపై కురిపిస్తున్న తిట్ల వర్షం వారికే నష్టం చేకూరుస్తోంది.తమ అస్తిత్వ సంక్షోభం వల్ల ఏర్పడిన అయోమయం వారి సిద్ధాంతీకరణల్లో కూడా కనిపిస్తోంది. బీజేపీని, మోదీని ఇంతకాలం వామపక్షాలు ఫాసిస్టు శక్తులుగా అభివర్ణించాయి. తాజాగా సీపీఎం పొలిట్ బ్యూరో సమన్వయకర్త, మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ బీజేపీని తాను ఫాసిస్టు అని కానీ, నయా ఫాసిస్టు అని కానీ అనడం లేదని, అయితే నయా ఫాసిస్టు మార్గంలో బీజేపీ పయనిస్తోందని విశ్లేషించారు. అదే పార్టీ ముసాయిదా తీర్మానంలో ప్రతిఫలించింది. విచిత్రమేమంటే మూడేళ్ల క్రితం 2022లో ఆమోదించిన రాజకీయ తీర్మానంలో కూడా బీజేపీ స్పష్టంగా ఫాసిస్టు సంస్థ అని సీపీఎం విమర్శించింది. ఇటీవల మరణించిన పార్టీ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి కూడా తన 'ఐడియా ఆఫ్ ఇండియా' అన్న వ్యాసంలో భారతదేశంలో ఫాసిస్టు శక్తుల మతతత్వ అజెండా గురించి విశ్లేషించారు. సీపీఐ, సీపీఐ(ఎంఎల్ ) ఇప్పటికే బీజేపీని ఫాసిస్టు శక్తిగా అభివర్ణించాయి. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ మోదీని ఫాసిస్టు అని అనేకసార్లు ప్రకటించారు.మోదీ ఫాసిస్టా, నయా ఫాసిస్టా లేక ఫాసిస్టు అయ్యే క్రమంలో ఉన్నారా, హిట్లర్, ముస్సోలినీ కంటే మోదీ భిన్నమైన వ్యక్తా అన్న చర్చ జరగడమే ఒక అసంబద్ధంగా అనిపిస్తోంది. మోదీని, బీజేపీని ఎదుర్కొనే ప్రత్యామ్నాయ సామాజిక సిద్ధాంతాలు లేనప్పుడు అవతలి సంస్థలను, వ్యక్తులను ఏదో ఒక పేరుతో విమర్శించడం, లేదా సిద్ధాంతీకరణ చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? సీతారాం ఏచూరి దేశంలో దేశభక్తి గల అన్ని ప్రజాస్వామిక శక్తులు ఐక్యమయి బీజేపీని అధికారం నుంచి తొలగించడం గురించి రాశారు. కాని కనీసం వామపక్ష శక్తులైనా సిద్ధాంతాల అయోమయం లేకుండా కలిసి పనిచేసే అవకాశాలున్నాయా? ఇక మిగతా శక్తులు కలిసి పనిచేసేందుకు మోదీ వ్యతిరేక ఎజెండా తప్ప వాటిని ఐక్యంగా బంధించే సామాజిక సిద్ధాంతం అంటూ ఏమైనా ఉన్నదా?ఇవాళ దేశంలో బీజేపీ ఒక్కటే స్పష్టమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ సైద్ధాంతిక లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రతిపక్షాలను హిందూమత విద్వేషకులన్నా, అర్బన్ నక్సల్స్ అన్నా మోదీకి ఒక సైద్ధాంతిక స్పష్టత ఉన్నది. అదే సమయంలో సంఘ్ పరివార్ శక్తులు ఒక స్పష్టమైన అవగాహనతో పనిచేస్తున్నాయి. ప్రజల్లోకి భావోద్వేగాలు చొచ్చుకుపోతున్నాయి. కుంభమేళా వంటి కార్యక్రమాలు ప్రజలను స్వచ్ఛందంగా హిందూత్వ భావజాలం దిశగా ఆకర్షితులను చేస్తున్నాయి. దేశ భక్తినీ, భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక చరిత్ర పట్ల గౌరవాన్ని పెంపొందించే దిశగా కళారూపాలు తయారవుతున్నాయి. ఆ రకమైన సినిమాలు హిట్ అవుతున్నాయి. వాటిలో సహేతుకతను ప్రశ్నించినవారే ఆత్మరక్షణలో పడాల్సి వస్తోంది. రాజకీయ ప్రయోజనాలకోసమైనా హిందూత్వను ఆమోదించినట్లు ప్రదర్శించేవారు అంతటా కనపడుతున్నారు. ఇది గత పదేళ్ల పై నుంచి మోదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందువల్ల సాధించిన విజయం అని చెప్పక తప్పదు.స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న చరిత్ర గల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొన్నేళ్ల వరకూ ఆ స్ఫూర్తిని కొనసాగించింది. కాని ఆ ప్రభావాన్ని ఎక్కువ కాలం కొనసాగించడంలో విఫలమైంది. వెనుకబడిన వర్గాలకోసం, దళితులకోసం ఏర్పడ్డాయనుకున్న సమాజ్వాదీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీలు తమ లక్ష్యాలకు దూరమయ్యాయి. ఒక సైద్ధాంతిక పార్టీగా అస్తిత్వాన్ని, తన సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను కాంగ్రెస్ 1970ల తరువాత కోల్పోవడం ప్రారంభమయింది. ఇవాళ ఆ పార్టీ నేత రాహుల్‌గాంధీ కులగణన, రాజ్యాంగం, బడుగు బలహీన వర్గాల గురించి మాట్లాడుతున్నారు. ఒక సైద్ధాంతిక పార్టీగా కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని కల్పించే కృషి ఉధృతంగా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తాము బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఎందుకు మారాలో కాంగ్రెస్ స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోనంత వరకూ ఆ పార్టీ తడబడుతూ అడుగులు వేస్తూనే ఉంటుంది. సిద్ధాంతం ప్రజలలో పట్టు బిగించనంతవరకూ అది భౌతిక శక్తిగా మారదని, భౌతికశక్తిని భౌతికశక్తే తొలగించగలదని కారల్ మార్క్స్ 'క్రిటిక్ అఫ్ హెగెల్ ఫిలాసఫీ'లో చెప్పిన విషయం బీజేపీకి అర్థం అయినంత బాగా ఈ దేశంలో మరే పార్టీకి అర్థం కావడం లేదు.

## భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి రేవంత్ సర్కార్‌ది : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ : భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందన్నారు.

### అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం..

తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు కేటీఆర్.

### కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు..

బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పైసలతో తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పడావు పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అని మండిపడ్డారు.

### లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు..

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు. ఒక్క పథకం అమలు చేసింది లేదన్నారు. గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15 నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి.. నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

## ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు కళ్లు తెరవాలి.. లేదంటే చరిత్ర క్షమించదు

మొదటిపేజీ తరువాయి

### గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం..

గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తుంది.. ప్రజలకు నష్టం చేయకూడదు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ, కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశాం. కాళేశ్వరంలో 15 రిజర్వాయర్లు బాగున్నాయి, 23 కిలోమీటర్ల టన్నెల్స్ బాగున్నాయి, 19 సబ్ స్టేషన్లు బాగున్నాయి, 21 హౌసులు బాగున్నాయి, ప్రెజర్ మైన్లు బాగున్నాయి. మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయింది. కానీ గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయింది. ఈ 15 నెలల్లో మేడిగడ్డ పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదు. నేడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. ఆ నీళ్లను లిఫ్ట్ చేసి లక్షల ఎకరాల పంటను కాపాడే అవకాశం ఉంది. కేసీఆర్ మీద కోపంతోనే, బీఆర్ఎస్ మీద కోపంతోనే, తెలంగాణ రైతులకు అన్యాయం చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ ప్రాంతంలో 500-1000 ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదు. ఈరోజు రంగనాయక సాగర్ కింద, అనంతసాగర్ కింద, మల్లన్న సాగర్ కింద పండే పంట కాలేశ్వరం పంట కాదా? కళ్లు ఉండి కల్లు లేని కబోధుల్లా.. చెవులు ఉండి చెవిటివాళ్లలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని హరీశ్‌రావు మండిపడ్డారు. పెండింగులో ఉన్న పంట కాలువల పనులు పూర్తి చేయాలి. రైతులతో పాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తుంది. అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకూడదు అని హరీశ్‌రావు సూచించారు.

## రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి పునాది వేసిందే నేనే.. తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీకి పునాది వేసింది తానే అని మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఇందుకు కారణం రేవంత్ రెడ్డినే అని ఆరోపించారు. రేవంత్ విధానాల వల్ల ప్రజలు విసిగిపోతున్నారని మల్లన్న పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి పరోక్షంగా బీజేపీ పార్టీకి సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఖతం చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు, రేవంత్ రెడ్డి సిట్టింగ్ మల్కాజ్‌గిరి రెండు సీట్లల్లో కావాలని కాంగ్రెస్ పార్టీని ఓడించాడు. ఒక వేళ రేవంత్ రెడ్డి బలంగా ప్రచారం చేసి ఉంటే.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాకపోయేది అని పేర్కొన్నారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకొచ్చిందో రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమికి రేవంత్ రెడ్డినే కారణమని ఎమ్మెల్సీ మల్లన్న ఆరోపించారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందన్నారు. ఒక పని చేస్తే తరతరాలు మన పేరు గుర్తుండాలి.. రేవంత్ రెడ్డి పని చేస్తే తోటి మంత్రులే ఆయన పేరు మర్చిపోతున్నారు అని తీన్మార్ మల్లన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి విలన్ కాబట్టే విలన్ అని అంటున్నారు అని మల్లన్న చెప్పారు. నువ్వు చేసిన కులగణన సర్వే తప్పు అని నేను నిరూపిస్తా, చర్చకు సిద్ధమా..? అని రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సవాల్ విసిరారు

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం: విజయ్

మొదటిపేజీ తరువాయి

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన పై కేంద్రంలోని భాజపా, ఇతర రాష్ట్రాల్లోని పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందన్నారు. దీన్ని అంగీకరించమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆయా రాష్ట్రాలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఈ విభజన ప్రక్రియ తాజా జనాభా లెక్కల ఆధారంగా ఉంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. దీన్ని ఏమాత్రం అంగీకరించం. గత 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించాయి. ఈక్రమంలో ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలు విభజించడం సరికాదు. ఒకరి గెలుపు కోసం ఇంకొకరిని శిక్షించడం అన్యాయం. దక్షిణాది రాష్ట్రాల్లోని నియోజకవర్గాల సంఖ్య తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల్లో ఆ సంఖ్య పెరిగినా సహించేది లేదు. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతాం. ప్రజాప్రతినిధుల కొరత సాధారణ ప్రజలకు సమస్యే కాదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, వైద్యం, రోడ్లు వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముందు వాటిపై దృష్టి సారించాలి' అని ప్రకటనలో పేర్కొన్నారు.

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా చెబుతోంది. ఈ వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా (%ూఎఔ ాష్ట్రుష్ట్ర%) కొట్టిపడేశారు. అయినప్పటికీ దీనిపై పలు రాష్ట్రాల తమ ఆందోళనను వ్యక్తంచేస్తున్నాయి. ఇక, ఈ అంశంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ (%వీఖ స్ఖుశ్రీఱఅ%) బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అందులో 1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## కేంద్రంపై కమల్ హాసన్ విమర్శలు

మొదటిపేజీ తరువాయి

చెన్నై: డీలిమిటేషన్, త్రిభాషా విధానంపై తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే, కేంద్రంలోని భాజపా మధ్య తీవ్ర వివాదం నడుస్తోంది. దీనిపై తాజాగా మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందీయా'గా మార్చే ప్రయత్నం జరుగుతోందని కేంద్రంపై విమర్శలు చేశారు.

"అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నికల్లో మెజార్టీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. మనం ఇండియా గురించి ఆలోచిస్తుంటే.. వారు మాత్రం హిందీయా కలలుకంటున్నారు" అని కమల్ హాసన్ వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్, భాష అంశాలపై బుధవారం తమిళపార్టీలు సమావేశమయ్యాయి. అలాగే ఆ పార్టీలు ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ఆధారంగానే విభజన ప్రక్రియ చేపట్టాలని ప్రధాని మోదీని స్టాలిన్ అభ్యర్థించారు. ఆ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడారు.

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం: విజయ్

అలాగే 2019లో ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ వాడిన హిందీయా పదాన్ని ప్రస్తావించారు. అంతర్జాతీయంగా భారత్ అంటే గుర్తొచ్చే భాష హిందీనే అని ఆ ఏడాది హిందీ దివస్ రోజున అమిత్ షా పోస్టు పెట్టారు. దానిపై స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. "ఇది ఇండియా.. హిందీయా కాదు" అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే, ఇటీవల కమల్ హాసన్ తన పార్టీ సభ్యులతో మాట్లాడుతూ.. "తమిళ ప్రజలు భాష కోసం ప్రాణాలకు తెగించి పోరాడారు. ఆటలొద్దు" అని హెచ్చరించిన సంగతి తెలిసిందే.

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఇటీవల ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు. పునర్విభజన ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంటు స్థానాలు తగ్గవని స్పష్టం చేశారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఈ అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

ఇక, జాతీయ విద్యావిధానం లో భాగంగా త్రిభాషా సూత్రాన్ని అమలు చేయకపోతే.. నిధులు నిలిపివేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇటీవల హెచ్చరించారు. దాంతో డీఎంకే ప్రభుత్వం తీవ్ర ఆగ్రహానికి గురైంది. కేంద్ర ప్రభుత్వం ఓపెన్ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోందని మండిపడింది. జాతీయ విద్యావిధానాన్ని తిరస్కరించినందుకు ప్రతీకారంగా రాష్ట్రానికి రావాల్సిన రూ.వేల కోట్ల నిధులను వేరేవాటికి మళ్లించారంటూ ఆరోపణలు చేసింది. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఒక రాష్ట్రంపై రాజకీయ ప్రతీకారం కోసం విద్యను అడ్డుకునేంత క్రూరంగా వ్యవహరించలేదని దుయ్యబట్టింది.

## కొనసాగుతోన్న రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు.. ఆధిక్యంలో భాజపా అభ్యర్థి

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్: కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తున్నారు. విజయానికి కావాల్సిన ఓట్లు ఎవరికీ రాకపోవడంతో రిటర్నింగ్ అధికారి ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఎలిమినేషన్ ద్వారా ఇప్పటివరకు 29 మందిని ఎలిమినేట్ చేశారు. తొలి ప్రాధాన్యతలో చెల్లుబాటు అయిన ఓట్లు 2,23,343 కాగా, 28,686 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. అభ్యర్థి విజయం సాధించేందుకు 1,11,672 ఓట్లను సాధించాల్సి ఉంటుంది.

తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి భాజపా అభ్యర్థి అంజిరెడ్డికి మొత్తంగా 75,675 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 70,565 ఓట్లు పోలయ్యాయి. తొలి ప్రాధాన్యత ఓట్లలో భాజపా అభ్యర్థి 5,110 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 60,419 ఓట్లు పోలయ్యాయి.

## నైపుణ్యాభివృద్ధితోనే ఉద్యోగ కల్పన సాధ్యం..

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ప్రజల్లో నైపుణ్యాభివృద్ధి, ప్రతిభను పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోనే ఉద్యోగ కల్పన సాధ్యమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. అప్పుడే ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని చెప్పారు. ఇందుకు భాగస్వామ్యపక్షాలన్నీ కలిసి రావాలని, నైపుణ్యాభివృద్ధికి, ఆవిష్కరణలకు తోడ్పాటు అందించాలని కోరారు. బడ్జెట్ అనంతరం ఉద్యోగ కల్పన అంశంపై నిర్వహించిన వెబినార్‌లో ఆయన పాల్గొని బుధవారం మాట్లాడారు.

2014 నుంచి ఇప్పటి వరకు 3 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించామని ప్రధాని మోదీ తెలిపారు. 1000 ఐటీఐలను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, ఐదు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను నెలకొల్పాలనుకుంటున్నట్లు చెప్పారు. దేశ అభివృద్ధికి ప్రతిభ, సామర్థ్యాల పెంపు మూల స్తంభాలని పేర్కొన్నారు. దేశ విద్యా విధానం ప్రస్తుతం పరివర్తన చెందుతోందన్నారు. భారత్ ప్రస్తుతం 3.8 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని చెప్పారు. ఏఐ సామర్థ్యాలను పెంచుకోవడం కోసం త్వరలో నేషనల్ లార్జ్ లాంగ్వేజీ మోడల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ ఈ సందర్భంగా తెలిపారు.

# ఆదివాసి ఎరుకల పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!

**– అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయండి..తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు**

**కరపత్రం శంకరపట్నం మార్చి 5**

హుజురాబాద్: ఆదివాసి ఎరుకల పేద విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు దూరం చేస్తుందని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆరోపించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం కేంద్రంలో వరంగల్, ములుగు, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ..తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి ఎరుకల విద్యార్థి విద్యార్థులు మరియు ఇతర గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం విదేశీ విద్యను అభ్యసించడానికి తల్లిదండ్రులు అప్పులు చేసి విదేశాలకు పంపిస్తే, ఇంతవరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ సకాలంలో విడుదల చేయకపోవడం వలన తల్లిదండ్రులు







ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ పేద విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మనసు రావడం లేదా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలని, లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి ప్రజలలో తీసుకెళ్తామని రాజు పేర్కొన్నారు. హైదరాబాద్ అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నదని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎంపికై వివిధ దేశాలల్లో చదువుకుంటున్న ఆదివాసి ఎరుకల విద్యార్థులతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో మాట్లాడడం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో సదుద్దేశంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందాలన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నదని గుర్తు చేశారు. రెండో విడత నిధులను ఎందుకు విడుదల చేయడం లేదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన పేద విద్యార్థులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తున్నదని నిలదీశారు. స్కాలర్ షిప్ అందక అనేక ఆదివాసి గిరిజన పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్ షిప్స్ విడుదల కోసం తల్లిదండ్రులు, విద్యార్థులు వేచి చూస్తున్నారని పేర్కొన్నారు.

కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ గిరిజన బడ్జెట్ నుంచి విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ మాత్రమే కాకుండా ఇతర స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం ఆదివాసి గిరిజన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పడుతున్న బాధలను కష్టాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు

లోకిని రాజు డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి నిధులను విడుదల చేయించుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి కోనేటి రాజు, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవెల్లి రాజలింగం, జిల్లా ఉపాధ్యక్షులు బండి సమ్మయ్య, కుతాడి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి తిరుపతి, జిల్లా కోశాధికారి మానుపాటి మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా అధ్యక్షులు కేతిరి రాజశేఖర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, పాలకుర్తి నారాయణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, కరీంనగర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కేతిరి సుభాష్, యూత్ అధ్యక్షులు అంగడి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్యాల రాము, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్, పెద్దపల్లి పట్టణం అధ్యక్షులు మానుపాటి ఎల్లయ్య

మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాపు, ప్రధాన కార్యదర్శి లోకి రవి, ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి,
ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసాకల్పిస్తున్న జిల్లా షీ టీమ్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ మార్చి 5**

**– రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యాసంస్థ లలో,మహిళలు పనిచేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు,**
**– గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు,05 పెట్టి కేసులు నమోదు,**
**– వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 పిర్యాదు చేయండి,**
**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్,**



జిల్లాలో మహిళల విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీటీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పోక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది. గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థిని,మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 03 కేసులు, 05 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ, మాట్లాడుతూ విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయ పడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి షీటీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటా మని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచయ మయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థలల్లోఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశ పూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 87126
56425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. జిల్లాలో విద్యా సంస్థల వద్ద షీటీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థి నులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మోహన్...



**కరపత్రం శంకరపట్నం మార్చి 5**
పలు కారణాలతో ఇటీవల మృతి చెందిన వారికి కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే మాజీ, ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ బుధవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడారు. మానకొండూరు మండల కేంద్రంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి గల కారణానికి తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.

## గ్రామ దేవతల ప్రతిష్టపన ఉత్సవాలకు లక్ష రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..

**కరపత్రం ప్రతినిధి, వీణవంక,మార్చి 5.**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలకు బుధవారం రాత్రి 8 గంటలకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విచ్చేయగా, గ్రామస్తులు సాదర స్వాగతం పలుకుతూ, వేద పండితులు అర్చన అభిషేకాలు చేస్తూ, గోత్రనామాలతో సంకల్పం చెప్తూ , ఎమ్మెల్యే తో ప్రత్యేక పూజలు జరుపుతూ, శాలువా కప్పి, వేద బ్రాహ్మణులు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బేతిగల్ గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు, ఇంత బ్రహ్మాండంగా చేయడం హర్షనీయమని, ఈ ఉత్సవాలకు లక్ష రూపాయలను విరాళంగా ఇవ్వడం జరుగుతుందని, గ్రామ దేవతల ఆశీర్వాదంతో గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో, సిరిసంపదలతో ఎల్లప్పుడూ తులతూగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, నాయకులు కామెడీ శ్రీనివాస్ రెడ్డి,గ్రామంలోని మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,బీఆర్ఎస్ కార్యకర్తలు , ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టెలు అందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్

**– రూ.50 వేల విలువ చేసే పుస్తె మట్టెలు, చీరలు అందచేత**

**కరపత్రం రామగిరి ప్రతినిధి మార్చ్ 05**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతీ కట్టెకోల సాన్వి (రవళి) వివాహం గురువారం జరుగుతుండగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బుధవారం రూ.50వేలు విలువ చేసే రాత్రి పుస్తె మట్టెలు, పెళ్లి బట్టలు, వంట పాత్రలు అందచేశారు. రత్నపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు రవళి పరిస్థితి ని వివరించి పెళ్ళికి సహాయం చేయాల్సిందిగా పెద్దపల్లి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చారు. పేదింటి అమ్మాయి తల్లి కూలీ పనిచేస్తు చదివించి పెళ్లి చేయాలనీ ఇబ్బందులు




పడుతు సమాజం లోని దాతల సహాయం కోరడంతో లయన్స్ క్లబ్ పెద్దపల్లి వారు తమ ఉదారతను చాటుకొని ముందుకు వచ్చారు. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో రూ.50 వేలు సేకరించి పుస్తె మట్టలు, కనకదుర్గ షాపింగ్ వారి సహకారంతో పెళ్లి బట్టలు, వంటపాత్రలను అందచేశారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఇప్పటివరకు అనేకమంది నిరుపేదల పెళ్లిళ్లకు సహాయం చేసింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రామ్ కిషన్, రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ కావేటి రాజగోపాల్, లయన్ నల్ల రాజేందర్, లయన్ జక్కుల సాయిలు, సెంటినరి కాలనీ క్లబ్ ప్రెసిడెంట్ ముల్మూరి శ్రీనివాస్, పూజారి సౌమిత్రి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, కొప్పుల రవీందర్ రావు, పానగంటి వీరేశం,సందవేన కుమార్, మేకల మారుతీ, అసం తిరుపతి, జక్కుల ఆశాలు, ధర్మల సంజీవ్ కుమార్, కొండు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి.

**–గజ్జి రాజకుమార్ యాదవ్.**
**కరపత్రం ప్రతినిధి మొగుళ్లపల్లి మార్చి 5**



మొగుళ్ళపల్లి:”యువత ముందు చూపు” ఆలోచనా విధానం, దానిలో ప్రతిఫలించే మార్పు, ఆధునిక సమాజానికి, ఆర్థిక, మరియు సాంస్కృతిక అంశాలపై ఎలా ప్రభావం చూపించగలిగే సత్తా నేటి యువతకు ఉందనేది స్పష్టం,అలాంటి యువత రాజకీయాల్లోకి వస్తే గ్రామ క్షేత్రస్థాయిలో ప్రక్షాళన మొదలై నవ సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది రాజకీయాలు నిత్యం పారే ఏరులై ఉండాలి పాత నీరు పోవాలి కొత్తనీరు రావాలి... యువరక్తం రాజకీయాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో.. ముందుకు వస్తే.. మహనీయులు కలలు కన్నా స్వరాజ్యం సాత్కరించడానికి అవకాశం ఉంటాయి, అలాంటి ఆలోచన సరళి ఉన్న యువకుడే గజ్జి రాజకుమార్ మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన గజ్జి రాజకుమార్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మెట్టుపల్లి గ్రామం నుంచి ప్రజాసేవ చేయడానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో ప్రజాసేవ చేసే అవకాశం మెట్టుపల్లి గ్రామ ప్రజలు కల్పించాలని నవ యువత ఆరాటపడుతోంది, గ్రామ స్థాయిలో అంతర్గతంగా చర్చ ప్రారంభమైంది,ఉన్నత భావాలతో ప్రశ్నించే తత్వం ఉన్న యువకుడు రాజకీయ రంగంలో ప్రజాసేవ చేసుటకై ఉద్యమ స్ఫూర్తితో సేవ చేయాలని ఆకాంక్షిస్తే... ఆ గ్రామం ప్రగతి వైపు పు పయనిస్తుందని అనడంలో సందేహం ఉండదు, యువత ఉన్నత విద్యలో, ప్రగతిలో, సాంకేతికత మరియు సమాజ సేవలో ముందంజ వేసి తమ సామర్థ్యాలను కనబరిచేందుకు కృషి చేస్తారు. “ఇలాంటి లక్షణాలు ఉన్న గజ్జి రాజకుమార్ ను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఆశీర్వదిస్తారని ఆశిద్దాం,